# భవిత

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com

# ఆరోగ్యం-గ్రహముల పాత్ర

ఒక మనిషి శారీరకంగా, మానసికంగా ఎదగటానికి జ్యోతిషం రీత్యా పరిశీలిస్తే గ్రహముల పాత్ర చాలా కీలకం అని చెప్పవచ్చు. ప్రతి వ్యక్తి జాతకం పన్నెండు భావాలని పరిశీలిస్తే మొదటిది 'తనుభావము', రెండో రాశి కుటుంబ వాక్కు స్థానంగా, తృతీయాన్ని పరాక్రమం, జనసహకారంగా, చతుర్థాన్ని తల్లి, ప్రాథమిక విద్య, వాహనంగాను, పంచమాన్ని ఆలోచనలు, ఉపాసనా సంతానం స్థానంగాను, షష్ఠం 'ఆరోగ్యం, శత్రువులు, ఋణాలుగాను సప్తమం 'భాగస్వామి, లావాదేవీలు, ఉమ్మడి విషయాలు స్థానంగాను, అష్టమం ఆరోగ్యం, ఆయువు, అనుకోని లాభాలు, 'నవమం' తండ్రి, ఉపాసనా పూర్వ పుణ్యఫలం, ఉన్నత విద్య స్థానంగాను, ధర్మం వృత్తి, వ్యాపారం ఏకాదశ స్థానం లాభాలు, ద్వాదశంలో ఖర్చులు, అనారోగ్య పరంగా హాస్పిటల్స్, అప్పులు... మొదలైనవి గమనించవచ్చు.

అయితే ముఖ్యంగా అనారోగ్యాన్ని పరిశీలించేటపుడు మనిషి అనుభవం, షష్ఠ, అష్టమ, వ్యయ లాభాలను పరిశీలిస్తే విషయం తెలుస్తుంది. అంతే కాకుండా రాశి, నవాంశలతో పాటుగా ఏ అనారోగ్యానికి ఏ గ్రహము కారణము? ఆ రాశిలో ఆయా స్థానాలో (1,6, 8, 12) ఏయే గ్రహాలున్నాయి. అష్టక వర్గం రీత్యా ఏమి ఇబ్బంది వున్నది ? నవాంశలో ఆ గ్రహ పరిస్థితి ఏమిటి? ఆ అనారోగ్యానికి సంబంధించిన గ్రహం ఎక్కడ? ఎవరితో కలిసి వుందో పరిశీలించాలి. అంటే సంబంధిత గ్రహాలు యొక్క స్థితి, ఇతితో పాటుగా చూసే గ్రహములు, చూసే స్థానములు కూడా అత్యవసరం! దాన్ని బట్టి ఆ అనారోగ్యం గుర్తించి మనం ఒక నిర్ధారణకి రావచ్చు. అంతే కాకుండా జ్యోతిషరీత్యా ఆ గ్రహము ఏ అనారోగ్యానికి కారణమో గుర్తించి, వాస్తు పరంగా మనం మనకి సరిపడని ఇంట వుండటాన్ని గుర్తించి రెండిటిని బట్టి మరియు



అష్టకవర్గం రీత్యా వచ్చిన పాయింట్స్ బట్టి దానికి తగిన పరిహారాలు పాటిస్తే ఆ అనారోగ్యం కలగకుండాను జాగ్రత్త పడచ్చు, కలిగిన దాన్ని నిరోధించే ప్రయత్నం చేయచ్చు. అందుకే మనం ఇపుడు ఈ వ్యాసం ద్వారా 'ఆరోగ్యం పై గ్రహములు ప్రభవాన్ని జ్యోతిష్యం ద్వారా తెలుసుకొని దాన్ని జ్యోతిర్వైద్యం ద్వారా ఎలా నిరోధించగలమో తెలుసుకుందాం.. అంటే, ఏదన్నా అనారోగ్యం గురించి తెలుసుకునే ముందు ముఖ్యంగా లగ్న, షష్ఠ, అష్టమ, వ్యయభావాలు, ఆ సంబంధిత గ్రహాలు, దాని స్థితి, యతి మరియు 'శని' (శని ఎందుకంటే ఆయువుకి కారకుడు) గురించి, నవాంశలో గ్రహముల బలంతో పాటుగా షష్ఠ్యంశలో ఆ గ్రహ బలం, వాస్తు ప్రకారం ఆ జాతకునికి సరిపడని దశ అందలి ఇబ్బందులు గమనించినపుడు ఆ అనారోగ్యాన్ని ఎలా నిరోధించగలం అన్నది తెల్సుకోగలం. ముందుగా గ్రహాలు పీడా స్థానాలు తెలుసుకుందాం..

రవి - శిరస్సు
చంద్రుడు - హృదయం
కుజుడు - నడుము, పొట్ట, ముఖం
బుధుడు - చేతులు
గురుడు - వాతం
శుక్రుడు - గుహ్యం
శని - మోకాళ్ళు, పిక్కలు

### అనారోగ్యం - గ్రహాల కారకత్వాలు

1. సన్నిపాతజ్వరం - గురు, బుధుడు
2. విషజ్వరం - శని
3. సంతత జ్వరం - శని
4. అస్థిగత జ్వరం - శని
5. కలరా - కుజుడు
6. మూలశంక - కుజు, రాహువు
7. అతిసారం - కుజుడు
8. అజీర్ణము - శని
9. కామెర్లు - గురు, శుక్ర
10. గ్రహణి - బుధ, శని, కేతు
11. టి.బి. - శుక్రుడు
12. తమకశ్వాసలు - శని, బుధ, కేతు
13. ఉన్మాదము - చంద్ర,శని, రాహు, శుక్ర
14. పక్షవాతం - శని
15. ధనుస్తంభము - రవి, శని లేదా రవి, కుజుడు, శని
16. మంగు - శని
17. అపతంత్రకము - కుజు, శని
18. ఆమవాతము - శని
19. వాతబస్తి - కుజుడు, బుధుడు
20. సయాటికా - కుజు, బుధుడు
21. మూత్రకృచ్రము - కుజు, బుధుడు
22. హృద్రోగము - శుక్ర, రవి
23. మూత్రము వృద్ధి - బుధుడు
24. బుద్దగిలక - బుధుడు
25. ఇక్షుమేహాలు - బుధ, కుజుడు
26. పరిగీమశుల - శని, కుజుడు, రాహు
27. రోమాంతిక - బుధ, కేతు, కుజు
28. దంతరోగం - గురు, శని.

(ఇంకావుంది)

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : .............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com